# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee

M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 12.09.2022

**శ్రీయుత కె చంద్రశేఖర్‌రావు గారు**
రాష్ట్ర ముఖ్యమంత్రి
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు

**విషయం: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారు చేస్తున్న సమ్మె విరమింపజేయుట గురించి..**

**ఆర్యా!**

సింగరేణిలోని అన్ని విభాగాల్లో సుమారు 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. బొగ్గు ఉత్పత్తిలో, సింగరేణి లాభాలు గడించడంలో వీరి పాత్ర ప్రధానమైనది. ఈ కార్మికుల సమస్యలపై సింగరేణి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నది.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలపై 2022 ఫిబ్రవరిలోనే నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 9న జీవో 60 ప్రకారం వేతనాల పెంపుదల, ఇతర సమస్యల పరిష్కారానికి తాము సిద్ధమని సెంట్రల్ లేబర్ అధికారులతో జరిగిన చర్చల్లో సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చింది. నేటికీ అమలు కాలేదు. దీంతో సింగరేణివ్యాపితంగా జాయింట్ యాక్షన్ కమిటీగా సెప్టెంబర్ 9 నుండి తప్పని స్థితిలో ఈ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు.

బొగ్గుగని కార్మికుల జాతీయ వేతన ఒప్పందంలో భాగంగా 2013లో కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేక వేతనాలు నిర్ణయించి, 9.10.2018లో వీటిని రివైజ్ చేసారు. 2013 జనవరి1 నుండి కోలిండియాలో అమలు చేస్తున్నప్పటికీ సింగరేణిలో మాత్రం నేటికీ అమలు చేయటంలేదు. దీనివల్ల నెలకు ఒక్కో కార్మికుడు సుమారు రు.9వేల నుండి రు.14వేల వరకు నష్టపోతున్నారు.

జీవో నెం.60 ప్రకారం, 2020 పిఆర్‌సి సందర్భంగా రాష్ట్రంలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం వేతనాలు పెంచుతూ 11.6.2021న జీవో విడుదల చేసింది. రాష్ట్రవ్యాపితంగా అమలుచేస్తున్నది. కానీ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు మాత్రం దీన్ని అమలుకావటంలేదు. గని ప్రమాదంలో మరియు కరోనాతో మరణించిన కాంట్రాక్ట్ కార్మికులకు రూ.15లక్షలు ప్రత్యేక ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని కేంద్ర బొగ్గుమంత్రిత్వశాఖ 2019లో ఆదేశాలివ్వడంతో 7.11.2019 నుండి కోలిండియాలో అమలు చేస్తున్నారు. కానీ సింగరేణిలో ఇవ్వటంలేదు. ఈ కాలంలో సింగరేణి ప్రమాదాలలో 12మంది మరియు 2.6.2020న రామగుండంలో జరిగిన బ్లాస్టింగ్‌లో నల్గురు కాంట్రాక్ట్ కార్మికులు చనిపోయారు. వీరికి రు.40లక్షల పరిహారం ఇస్తామని ఎంఎల్‌ఏ, జెడ్‌పీ ఛైర్మన్ సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని కూడా సింగరేణి అమలుచేయలేదు.

కావున తమరు తక్షణమే జోక్యం చేసుకుని పై ప్రాథమిక సమస్యలతో పాటు సింగరేణి యాజమాన్యంతో సంప్రదించి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు న్యాయంగా రావాల్సిన లాభాల బోనస్ లేదా 20% బోనస్ చెల్లించాలని, పని భద్రత కల్పించాలని, కేటగిరీ ఆధారంగా వేతనాలు చెల్లించాలని, వేధింపులకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, వేతనాలు నేరుగా సింగరేణి యాజమాన్యమే చెల్లించాలని, మైన్ ప్రమాదంలో మరణించిన కాంట్రాక్ట్ కార్మికులకు రు.1కోటి, కోవిడ్‌తో మరణించిన వారికి రు.15లక్షలు ప్రత్యేక ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని కోరుతున్నాను. కాంట్రాక్ట్ కార్మికులకు పని భద్రత కల్పించి, అక్రమ తొలగింపులు, వేధింపులు ఆపాలని; నెలకు 26 రోజులు పని కల్పించి, 8గంటల పని అమలు చేయాలని; ప్రతి నెలా 7వ తేదీలోపు వేతనాలిచ్చి, వీరి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని; కార్మికులందరికీ సీఎంపీఎఫ్ అమలు చేయాలని; కనీసవేతనాల బోనస్ అమలుచేయాలని; ఓబీలల్లో, క్యాంపుల్లో ఉంటున్న కార్మికులకు రక్షణ; మంచినీటి వసతి; వైద్య సౌకర్యాలు కల్పించాలని; ఖాళీ క్వార్టర్స్‌ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని కోరుతున్నాను.

అభివందనములతో

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి